సీఎం కప్ పోటీలను ప్రారంభిస్తున్న కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా

ప్రతిభను గుర్తించేందుకే ఆటల పోటీలు : కలెక్టర్

జనగామ, డిసెంబర్ 7 (నమస్తే తెలంగాణ) : గ్రామీణస్థాయి క్రీడాకారుల్లో దాగి ఉన్న ప్రతిభను గుర్తించి ప్రోత్సాహం అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం సీఎం కప్ క్రీడాపోటీలను నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా అన్నారు. సీఎం కప్ పోటీల్లో భాగంగా ధర్మకంచ మినీ స్టేడియంలో ఆటల పోటీలను మున్సిపల్ చైర్ పర్సన్ పోకల జమునతో కలిసి శనివారం ఆయన ప్రారంభించారు. కలెక్టర్ మాట్లాడుతూ ఆటల పోటీల్లో క్రీడాకారులు ప్రతిభ కనబర్చి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక కావాలని ఆకాక్షించారు. ఈనెల 7, 8 తేదీల్లో గ్రామ పంచాయతీ స్థాయిల్లో, 10 నుంచి 12 వరకు మండల స్థాయిలో, 7 నుంచి 9 వరకు మున్సిపల్ స్థాయిలో, 16 నుంచి 21 వరకు జిల్లా స్థాయిలో, 27 నుంచి జనవరి 2 వరకు రాష్ట్ర స్థాయిలో పోటీలు జరుగుతాయని ఆయన తెలిపారు. రన్నింగ్, లాంగ్ జంప్, యోగా, ఫుట్ బాల్, బాడ్మింటన్, బాక్సింగ్, బాస్కెట్ బాల్, ఖోఖో, కబడ్డీ, స్విమ్మింగ్, చెస్, జుడో వంటి క్రీడలను నిర్వహిస్తున్నట్లు వివరించారు. పోటీల్లో పాల్గొనే ప్రతి ఒక్కరికీ పార్టి సిపేషన్ సర్టిఫికెట్ ఇవ్వాలని కలెక్టర్ అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు, కౌన్సిలర్ మారబోయిన పాండు, ఎంఈవో రాజేందర్, జిల్లా స్పోర్ట్స్ ఆఫీసర్ వెంకట్‌రెడ్డి, మున్సిపల్ మేనేజర్ రాములు, పీడీ నరేందర్, టీఎంసీ రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా సుబ్రహ్మణ్యస్వామి షష్టి వేడుకలు

సుబ్రహ్మణ్యేశ్వర స్వామి షష్టి వేడుకల్లో భక్తులు

జనగామ, డిసెంబర్ 7 (నమస్తే తెలంగాణ) : జిల్లాలోని పలు ఆలయాల్లో శ్రీవల్లీ దేవసేన సమేత శ్రీ సుబ్రహ్మణ్య స్వామి కల్యాణం శనివారం ఘనంగా జరిగింది. జనగామలోని బాణాపురం అయ్యప్ప స్వామి ఆలయంలో సుబ్రహ్మణ్యషష్ఠిని పురస్కరించుకుని సాయంత్రం 7.15 గంటలకు కల్యాణం మహోత్సవాన్ని ఆలయ ప్రధాన పూజారి కాసోజు రాజేశ్వరాచారి ఆధ్వర్యంలో నిర్వహించారు. స్థానిక వ్యవసాయ మార్కెట్ ప్రాంగణంలోని అభయాంజనేయ స్వామి ఆలయంలో సుబ్రహ్మణ్యేశ్వర స్వామి షష్టి వేడుకలు వైభవంగా జరిగాయి. ఆలయంలోని లక్ష్మీనారాయణ మూర్తికి తులసి మాల, తులసి అర్చన, పుష్పార్చన, సహస్ర పుష్పార్చన అభిషేకాలు, వడమాల కార్యక్రమాలను నిర్వహించారు.

కూనూరులో శ్రీవల్లీ దేవసేన కల్యాణం

ఉత్సవమూర్తులకు పూజలు చేస్తున్న భక్తులు

జఫర్‌గఢ్, డిసెంబర్ 7 : మండలంలోని కూనూరు నాగేంద్రస్వామి ఆలయంలో సుబ్రహ్మణ్యేశ్వర స్వామి, శ్రీవల్లీ దేవసేన కల్యాణం శనివారం వైభవంగా జరిగింది. కల్యాణ మహోత్సవానికి భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. పూజలు చేసి మొక్కులు చెల్లించారు. సాయంత్రం డప్పు వాయిద్యాల, కోలాటం, భజనలతో ఉత్సవమూర్తులతో ఊరేగింపు నిర్వహించినట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో నర్సింహులు, శ్రీను, లక్ష్మి, ఉపేందర్, లావణ్య, నరహరి, జ్యోతి, లక్ష్మి, సోమయ్య, సంధ్యారాణి పాల్గొన్నారు.

ప్రజలకు మెరుగైన వైద్యం అందించాలి

ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి

నర్మెటలో 108, 102 వాహనాలను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే పల్లా

నర్మెట, డిసెంబర్ 7: ప్రభుత్వ ఆసుపత్రుల్లో పేదలకు మెరుగైన వైద్యం అందించాలని జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి అన్నారు. మండలానికి కేటాయించిన 108,102 వాహనాలను శనివారం స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వద్ద జెండా ఊపి ప్రారంభించారు. ఎమ్మెల్యే పల్లా మాట్లాడుతూ అత్యవసర సమయంలో 108 వాహనం ద్వారా సకాలంలో బాధితులను వైద్యశాలలకు తరలించాలన్నారు. గత ప్రభుత్వంలో సీఎం కేసీఆర్ సహకారంతో వైద్య ఆరోగ్యశాఖ మంత్రి హరీశ్‌రావు నేతృత్వంలో తెలంగాణ రాష్ట్రంలో ప్రజల ఆరోగ్య రక్షణ కోసం చర్యలు తీసుకున్నారని గుర్తు చేశారు. కరోనా లాంటి క్లిష్ట సమయంలో తెలంగాణ ప్రభుత్వం ధైర్యంగా ఎదుర్కొందని ఆయన పేర్కొన్నారు. 108, 102 వాహనాల సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని పల్లా రాజేశ్వర్‌రెడ్డి సూచించారు. ఈ కార్యక్రమంలో పీహెచ్‌సీ ఇన్‌చార్జి వైద్యులు ఎన్ ప్రసన్నకృష్ణ, 108 జిల్లా మేనేజర్ శ్రీనివాస్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు చింతకింది సురేశ్, మాజీ ఎంపీపీ తేజావత్ గోవర్ధన్, సర్పంచ్‌ల ఫోరం మాజీ అధ్యక్షులు ఆమెడపు కమలాకర్‌రెడ్డి, రామిని శివరాజ్, జడ్పీ కోఆప్షన్ మాజీ సభ్యుడు ఎండీ గౌస్, బీఆర్ఎస్ నాయకులు నీరేటి సుధాకర్, ముప్పిడి ప్రతాప్, సల్మాన్‌రెడ్డి, కొన్నె చంద్రయ్య, బావండ్లపలి రాజు, బెడుదం సుధాకర్, నక్కల రవి, కొన్నె చంద్రయ్య, గద్దల బబ్బులు, పి.శ్రీనివాస్, నర్సింహులు, ముక్కెర రాజు, బాలు, కొండ బాలయ్య, కే అంజ య్య పాల్గొన్నారు.

క్రైస్తవులకు అండగా ఉంటా : పల్లా

క్రిస్మస్ వేడుకల్లో మాట్లాడుతున్న పల్లా

జనగామ, డిసెంబర్ 7 (నమస్తే తెలంగాణ) : 'గూడులేని పేద పాస్టర్లకు పక్కా ఇళ్లు ఇప్పించే బాధ్యత నాది.. అందరికీ అందేలా కలెక్టర్‌తో మాట్లాడుతా.. క్రైస్తవులకు అండగా ఉంటా..' అని జనగామ ఎమ్మెల్యే డాక్టర్ పల్లా రాజేశ్వర్‌రెడ్డి భరోసా ఇచ్చారు. శనివారం జిల్లా కేంద్రంలోని అమ్రుహ్పురా సెంటెనరీ బాప్టిస్ట్ చర్చిలో జనగామ క్రిస్టియన్ సంఘాల బాప్టిస్ట్ పోలసమాజం ఫీల్డ్ క్రిస్మస్ వేడుకల్లో ఆయన పాల్గొని క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. దళిత క్రైస్తవులకు గత ప్రభుత్వంలో కేసీఆర్ అండగా నిలబడ్డారని, అన్నివర్గాల ప్రజల పండుగలకు సమ ప్రాధాన్యం ఇచ్చిన విషయాన్ని ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి గుర్తు చేశారు.

మాజీ ప్రజాప్రతినిధులకు పల్లా నివాళి..

జనగామ మండలం శామీర్‌పేటలో అనారోగ్యంతో మృతి చెందిన మాజీ సర్పంచ్ కమలమ్మ, మున్సిపల్ మాజీ కౌన్సిలర్ బాల్దె సోమయ్య పార్థివదేహాలను ఎమ్మెల్యే పల్లా సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. వారి కుటుంబ సభ్యులను పరార్శించి ఓదార్చారు.

కస్తూర్బా పాఠశాల తనిఖీని అడ్డుకున్న పోలీసులు

సర్కారు తీరుపై బీఆర్ఎస్ నిరసన

కేజీబీవీ ఎదుట నిరసన తెలుపుతున్న బీఆర్ఎస్ నాయకులు

చిల్పూరు, డిసెంబర్ 7 : మండలంలోని రాజవరం కస్తూర్బాగాంధీ విద్యాలయాన్ని పరిశీలించేందుకు బీఆర్ఎస్ నాయకులు శనివారం వెళ్లగా పోలీసులు అడ్డుకున్నారు. బీఆర్ఎస్ యూత్ నాయకులు కేశిరెడ్డి రాకేశ్‌రెడ్డి, గజరాజు చందు నేతృత్వంలో విద్యార్థుల సమస్యలు తెలుసుకునేందుకు వచ్చామని చెప్పినా వారు పాఠశాలలోకి వెళ్లనివ్వకుండా అరెస్ట్ చేసి ఠాణాకు తరలించారు. ఈ సందర్భంగా గజరాజు చందు మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక గురుకుల పాఠశాలలు, కేజీబీవీలు, హాస్టళ్లలో ఫుడ్‌పాయిజన్ పెరిగి ఇప్పటికే 49 విద్యార్థులు మృతి చెందారని తెలిపారు. విద్యార్థుల సమస్యలను అధ్యయనం చేసేందుకు బీఆర్ఎస్ నేత ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ రాష్ట్రంలో పర్యటిస్తుండగా కాంగ్రెస్ నాయకులు ఆరోపణలు చేస్తున్నారని విమర్శించారు. వారికి ప్రజలే గుణపాఠం చెబుతారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు జనగామ యాదగిరి, ఇల్లందుల వెంకటస్వామి, ఎడ్ల శ్రీను, ఎడ్ల రాజేశ్, రంగు రవి, గడ్డమీది మహేందర్, ఇల్లందుల ప్రభాకర్, సారంగపాణి, శాగ వెంకటేశ్వర్లు, చుక్క రాజయ్య, చెరుపల్లి జీవన్, ఉడుత అశోక్ పాల్గొన్నారు.

జ్ఞాన్ ప్రతిష్టాన్ రాష్ట్ర యువజన కార్యదర్శిగా శంకర్

జనగామ, డిసెంబర్ 7 (నమస్తే తెలంగాణ) : గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ అండ్ గాంధీ జ్ఞాన్ ప్రతిష్టాన్ రాష్ట్ర యువజన విభాగం కార్యదర్శిగా జిల్లా కేంద్రానికి చెందిన నమిలె శంకర్ నియమితులయ్యారు. శనివారం హైదరాబాద్‌లో జరిగిన ఓ కార్యక్రమంలో గాంధీ జ్ఞాన్ ప్రతిష్టాన్ రాష్ట్ర అధ్యక్షుడు గున్న రాజేందర్‌రెడ్డి చేతుల నియామక పత్రాన్ని అందుకున్నారు. గాంధీ సిద్ధాంతాలను ఆచరించేలా శంకర్‌తో ప్రమాణం చేయించారు.

నియామక పత్రాన్ని అందుకుంటున్న శంకర్

కొనుగోలు కేంద్రంలోనే ధాన్యాన్ని విక్రయించాలి

చిల్పూరు, డిసెంబర్ 7 : రైతులు పండించిన ధాన్యానికి మద్దతు ధర అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రంలోనే వడ్లను విక్రయించాలని స్టేషన్‌ఘన్‌పూర్ మార్కెట్ చైర్‌పర్సన్ జూలుకుంట్ల లావణ్యాశిరీశ్‌రెడ్డి అన్నారు. శనివారం మండలంలోని మల్కాపూర్‌లో ఐకేపీ నేతృత్వంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆమె సందర్శించారు. రైతులతో మాట్లాడి సమస్యలు తెలుసుకున్నారు. సన్నరకం ధాన్యానికి రూ.500 బోనస్ ఇస్తున్నట్లు వివరించారు. దళారులను నమ్మి రైతులు మోసపోవొద్దని కోరారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ డైరెక్టర్ మాదిరెడ్డి యశ్వంత్‌రెడ్డి, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు గడ్డమీది సురేశ్, నాయకులు మల్లారెడ్డి, లింగారెడ్డి, బాలరాజు, షకీల్, రాజు, రవి పాల్గొన్నారు.

'స్థానిక' ఎన్నికల్లో ఇద్దరు పిల్లల నిబంధన ఎత్తివేయాలి

కేటీఆర్‌కు వినతిపత్రం ఇస్తున్న గాంధీనాయక్

కొడకండ్ల, డిసెంబర్ 7 : వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో ఇద్దరి కంటే ఎక్కువ సంతానం కలిగిన వారిని పోటీలో అనర్హులుగా ఉమ్మడి రాష్ట్రంలో నాటి సీఎం చంద్రబాబు నాయుడు తీసుకొచ్చిన జీవోను రద్దు చేయాలని జీసీసీ మాజీ చైర్మన్ అభిమాన్ గాంధీనాయక్ కోరారు. దీనిపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావుకు శనివారం హైదరాబాద్‌లో వినతిపత్రం అందజేశారు. గాంధీనాయక్ మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికల్లో ఇద్దరికంటే ఎక్కువ మంది సంతానం కలిగి ఉంటే పోటీ చేయుటకు అనర్హతగా ఉన్న 30 మే 1995 నిబంధనను తొలగించాలని కోరారు. ఎక్కువ మంది పిల్లలున్న వారికి సైతం అర్హత కల్పించాలన్నారు. 1995 ఆగస్టు 30న స్థానిక సంస్థల్లో ఇద్దరి కంటే ఎక్కువ సంతానం కలిగిన వారిని అనర్హులుగా ప్రకటిస్తూ జీవో నంబర్ 213 తీసుకువచ్చారన్నారు. ఫలితంగా గ్రామీణ ప్రాంతాల్లోని బహుజన, గిరిజనులు ఎన్నికల్లో పోటీ చేయలేకపోయారని గాంధీనాయక్ వివరించారు. ప్రస్తుత ఏపీ సీఎంగా ఉన్న చంద్రబాబు అక్కడ ఈ జీవోను గత నెల 18న రద్దు చేస్తున్నట్లు ప్రకటించారని గుర్తు చేశారు. తెలంగాణలోనూ ఈ జీవోను రద్దు చేసి ఇద్దరి పిల్లల కంటే ఎక్కువ ఉన్నవారికి కూడా ఎన్నికల్లో పోటీకి అవకాశం కల్పించాలని కోరారు.

పాడి పరిశ్రమను పెంపొందించుకుని అభివృద్ధి చెందాలి

రైతులకు పశువుల మందులు పంపిణీ చేస్తున్న రాధాకిషన్

స్టేషన్ ఘన్‌పూర్, డిసెంబర్ 7 : వ్యవసాయానికి అనుబంధంగా పాడి పరిశ్రమను పెంపొందించుకోవాలని జిల్లా పశు వైద్యాధికారి డాక్టర్ వై రాధాకిషన్ అన్నారు. శనివారం మండలంలోని రాఘవాపూర్‌లో జిల్లా పశు గణాభివృద్ధి సంస్థ, పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో ఉచిత గర్భకోశ వ్యాధుల చికిత్సా శిబిరం, దూడల ప్రదర్శన నిర్వహించారు. రాధాకిషన్ మాట్లాడుతూ మేలు జాతి పశు సంతతితో పాల దిగుబడి పెంచుకుని ఆర్థికంగా అభివృద్ధి చెందాలన్నారు. పశుగణాభివృద్ధి సంస్థ ఉమ్మడి వరంగల్ జిల్లా కార్యనిర్వాహణ అధికారి డాక్టర్ వీ రఘుబాబు మాట్లాడుతూ దూడలు పుట్టేలా లింగ నిర్ధారణ చేసిన సేమెన్ అందుబాటులో ఉందని, దీనిని రైతులు వినియోగించుకోవాలని కోరారు. అనంతరం ఉత్తమ పాడి రైతులకు బహుమతులు అందించారు. అనంతరం ఇప్పగూడెం, మల్కాపూర్ పశువైద్యాధికారులు మౌనిక, అన్వేష్ పశువులకు వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందించారు. ఈ కార్యక్రమంలో ఏరియా గోపాలమిత్ర సూపర్‌వైజర్ రాజేశ్వర్ రావు, గోపాల మిత్రలు జే రాజేశ్, అయాస్, ఎన్ రమణాచారి, ఎన్ భిక్షపతి, రాజు, రజాక్, అనిల్ పాల్గొన్నారు.

దివ్యాంగులు అన్నిరంగాల్లో రాణించాలి

కొడకండ్ల, డిసెంబర్ 7 : దివ్యాంగులు అన్నిరంగాల్లో రాణించాలని జిల్లా ఐఈకో ఆర్డినేటర్ బీ నర్సింహరావు అన్నారు. మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ హైస్కూల్‌లో దివ్యాంగ విద్యార్థులకు శనివారం ఆటల పోటీలు నిర్వహించారు. అనంతరం విజేతలకు ఆయన బహుమతులు ప్రదానం చేశారు. ఈ సందర్భంగా నర్సింహరావు మాట్లాడుతూ ఆటల పోటీల్లో గెలుపు, ఓటములను స్ఫూర్తిగా తీసుకుని ముందుకెళ్లాలని కోరారు. అన్నిరంగాల్లో రాణించాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో నాగశేషాద్రి సూరి, ఎంఈవో గ్రేస్ ఖాజియారాణి, ప్రధానోపాధ్యాయులు వెంకటాద్రి, దోర్నం ప్రభాకర్, ఎ సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

మృతుడి కుటుంబానికి పరామర్శ

రఘునాథపల్లి, డిసెంబర్ 7: మండలంలోని శ్రీమన్నారాయణపురానికి చెందిన గొల్లూరి ముత్తయ్య(56) అనారోగ్యంతో శనివారం మృతి చెందారు. సమాచారం తెలుసుకున్న మాజీ జడ్పీటీసీ లింగాల జగదీశ్‌చందర్‌రెడ్డి మృతదేహంపై పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయన మాట్లాడుతూ మృతుడి కుటుంబాన్ని ఆదుకునేందుకు తనవంతు కృషి చేస్తానన్నారు. మృతుడి కుటుంబాన్ని మాజీ ఎంపీటీసీ తిప్పారపు రవీందర్, నాయకులు రాజ్‌కుమార్ తదితరులు పరామర్శించారు.

27, 28 తేదీల్లో స్టేషన్‌ఘన్‌పూర్‌లో సీపీఎం జిల్లా మహాసభలు

చిల్పూరు, డిసెంబర్ 7 : సీపీఎం జిల్లా మహాసభలు ఈ నెల 27, 28 తేదీల్లో స్టేషన్‌ఘన్‌పూర్‌లోని మా గార్డెన్స్‌లో జరుగుతాయని పార్టీ జిల్లా నాయకుడు రాపర్తి రాజు తెలిపారు. శనివారం మండలంలోని క్రిష్ణాజిగూడెంలో మండల విస్తృతస్థాయి సమావేశం ఆవుల ప్రభాకర్ అధ్యక్షతన జరిగింది. రాజు మాట్లాడుతూ మహాసభలకు ప్రజలు సహాయ సహకారాలు అందించాలని విజ్ఞప్తి చేశారు. దేశ సమైక్యత, సమగ్రత కోసం సీపీఎం నిర్వహిస్తున్న పోరాటాలను ఆయన వివరించారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం రైతులు, కార్మికులు, నిరుద్యోగులకు వ్యతిరేకంగా తీసుకొస్తున్న నల్ల చట్టాలపై ఉద్యమించాలన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక ఎన్నికలకు ముందు ఇచ్చిన ఆరు గ్యారెంటీలను అమలు చేయడం లేదని ఆయన విమర్శించారు. పేదలకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని, గ్రామాల్లోని బెల్ట్‌షాపులను తొలగించాలని డిమాండ్ చేశారు. జిల్లా కమిటీ సభ్యుడు మునిగాల రమేశ్, మండల కార్యదర్శి సాదం రమేశ్, నాయకులు పోలు సంపత్, గద్ద కుమార్, సాదం రామరాజు, రవి, సాదం రాజు పాల్గొన్నారు.

గ్రామాల్లో అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే కడియం శ్రీహరి శంకుస్థాపన

తీగారంలో జీపీ భవన నిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్న కడియం

జఫర్‌గఢ్/చిల్పూరు, డిసెంబర్ 7 : జఫర్‌గఢ్ మండలం ఉప్పుగల్‌లో రూ.20 లక్షలతో చేపట్టిన సీసీ రోడ్డు, మాచిరెడ్డిగూడెంలో అంగన్‌వాడీ భవనం, తీగారంలో రూ.20 లక్షలతో చేపట్టిన జీపీ భవనం, రూ.18 లక్షలతో నిర్మించే సీసీ రోడ్డు పనులకు ఎమ్మెల్యే కడియం శ్రీహరి శనివారం శంకుస్థాపన చేశారు. అంతకు ముందు ఉప్పుగల్‌లో గ్రామపంచాయతీ భవన నిర్మాణ పనులను పరిశీలించారు. పెండింగ్‌లో ఉన్న వాటిని వెంటనే పూర్తి చేయాలని కడియం ఆదేశించారు. త్వర లో పేదలకు ఇందిరమ్మ ఇండ్లు అందిస్తామని పేర్కొన్నారు. రాష్ట్రంలో రికార్డు స్థాయిలో 66 లక్షల 70 వేల ఎకరాల్లో వరిసాగు చేయగా, కోటి యాభై లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం దిగుబడి వచ్చిందన్నారు. అనంతరం కల్యాణలక్ష్మి, షాదీముబారక్, సీఎంఆర్ఎఫ్ చెక్కులను లబ్ధిదారులకు కడియం పంపిణీ చేశారు. సొసైటీ చైర్మన్ తీగల కరుణాకర్‌రావు, మార్కెట్ వైస్ చైర్మన్ నూకల ఐలయ్య, మాజీ మార్కెట్ చైర్మన్ గుజ్జరి రాజు, మండల ప్రత్యేకాధికారి రాధాకృష్ణ, తహసీల్దార్ శంకరయ్య, ఎంపీడీవో సుమన్, ఆర్ఐ అనిల్‌బాబు పాల్గొన్నారు.

చిల్పూరులో..

చిల్పూరు మండలం లింగంపల్లిలో రూ.25 లక్షలతో చేపట్టిన గ్రామపంచాయతీ భవనం, రూ.12 లక్షలతో అంగన్‌వాడీ కేంద్రం, రూ.20 లక్షలతో అంతర్గత సీసీ రోడ్ల నిర్మాణానికి ఎమ్మెల్యే కడియం శ్రీహరి శంకుస్థాపన చేశారు. కంకటి నరేందర్ అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో కడియం శ్రీహరి మాట్లాడారు. వర్షాకాలంలోగా లిఫ్ట్ ఇరిగేషన్ పనులను పూర్తి చేసి గోదావరి జలాలను అందిస్తామన్నారు. వేలేరు నుంచి కొమ్మగుట్ట మీదుగా లింగంపల్లి శ్రీపతిపల్లి గ్రామాలకు డబుల్ రోడ్డు నిర్మాణ పనులకు త్వరలోనే మంజూరు వస్తుందని పేర్కొన్నారు. ప్రతి నియోజకవర్గానికి 3,500 ఇందిరమ్మ ఇండ్లను ప్రభుత్వం మంజూరు చేసిందని శ్రీహరి తెలిపారు. అనంతరం శ్రీపతిపల్లిలో యూత్ కాంగ్రెస్ నాయకుడు రంగు రమేశ్ తాత రంగు మల్లయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా ఆయన చిత్రపటానికి ఎమ్మెల్యే శ్రీహరి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో గ్రామ స్పెషల్ ఆఫీసర్, ఎంపీడీవో శంకర్‌నాయక్, తహసీల్దార్ సరస్వతి, ఎంఈఐ శ్రీనివాస్, ఎంపీవో మధుసూదనాచారి, పంచాయతీరాజ్ డీఈ రాజ్‌గోపాల్, మార్కెట్ చైర్మన్ మార్కెట్ చైర్మన్ లావణ్య-శిరీష్‌రెడ్డి, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు గడ్డమీది సురేశ్, మాజీ సర్పంచ్‌లు ఎదునూరి రవీందర్, రాజు, నాయకులు పోలెపల్లి రంజిత్‌రెడ్డి, మల్లారెడ్డి, లింగారెడ్డి, బాలరాజు, షకీల్, నాగరాజు, మహేందర్‌రెడ్డి పాల్గొన్నారు.

షాద్‌నగర్ ఎమ్మెల్యే శంకర్ క్షమాపణ చెప్పాలి

ఎస్సైకి ఫిర్యాదు చేస్తున్న నాయకులు

పాలకుర్తి, డిసెంబర్ 7: వెలమ కులస్తులపై అనుచిత వ్యాఖ్యలు చేసిన షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్‌పై కేసు నమోదు చేయాలని కోరుతూ వెలమ సంక్షేమ సంఘం నాయకులు శనివారం స్థానిక ఎస్సై దూలం పవన్‌కుమార్‌కు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా సంఘం మండల గౌరవాధ్యక్షుడు వీరమనేని సోమేశ్వర్‌రావు మాట్లాడుతూ వీర్లపల్లి శంకర్ శాసనసభ్యుడిగా ఉంటూ అనుచిత వ్యాఖ్యలు చేయడం తగదన్నారు. శంకర్ బేషరతుగా క్షమాపణలు చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు వీరమనేని వెంకటేశ్వర్‌రావు, పుస్కూరి మధుకర్‌రావు, అడ్డూరి భూపాల్‌రావు, పుస్కూరి కళింగరావు, భుజంగరావు, వెన్నమనేని మురళీధర్‌రావు, వేణురావు, రాజేశ్వర్‌రావు, రమేశ్‌రావు, చలపతిరావు, ప్రభాకర్‌రావు పాల్గొన్నారు.

జఫర్‌గుట్టపై ఎలుగుబంటి సంచారం

జఫర్‌గఢ్, డిసెంబర్ 7: మండల కేంద్రంలోని పడమటి గుట్టపై ఎలుగుబంటి సంచరిస్తుండడంతో స్థానికులు భయాందోళన చెందుతున్నారు. గతంలో సైతం ఎలుగుబంటి ఇక్కడ తిరిగినట్లు పలువురు శనివారం 'నమస్తే తెలంగాణ'కు తెలిపారు. అటవీ శాఖ అధికారులు తక్షణమే స్పందించి ఎలుగుబంటిని బంధించి గ్రామస్తులకు రక్షణ కల్పించాలని కోరారు. ఈ సందర్భంగా అటవీ శాఖ సిబ్బంది మోహన్‌నాయక్, ఉప్పలయ్య మాట్లాడుతూ ఎలుగుబంటి సంచారం నేపథ్యంలో ప్రజలు జాగ్రత్తగా ఉండాలని కోరారు.

మాజీ కౌన్సిలర్ బాల్దె సోమయ్య మృతి

సోమయ్య (ఫైల్)

జనగామ, డిసెంబర్ 7 (నమస్తే తెలంగాణ) : జనగామ మున్సిపల్ మాజీ కౌన్సిలర్, లయన్స్ క్లబ్ జనగామ ఆబాద్ పూర్వ అధ్యక్షుడు బాల్దె సోమయ్య (65) శుక్రవారం రాత్రి అనారోగ్యంతో మృతి చెందారు. పట్టణ కురుమ సంఘం అధ్యక్షుడిగా, మున్సిపల్ కౌన్సిలర్‌గా పనిచేసి ప్రస్తుతం కురుమ సంఘం గౌరవాధ్యక్షులుగా కొనసాగుతున్నారు. కురుమ సంఘానికి సేవలందించిన సోమయ్య మృతి కుటుంబ సభ్యులు, కురుమ సమాజానికి తీరని లోటని పలువురు సంతాపం ప్రకటించారు.

ఏడు పోస్టులకు 268 మంది అభ్యర్థులు

జనగామ మెడికల్ కాలేజీలో డాటా ఎంట్రీ ఆపరేటర్ ఉద్యోగాలకు పోటెత్తిన నిరుద్యోగులు

జనగామ, డిసెంబర్ 7 (నమస్తే తెలంగాణ) : జనగామ మెడికల్ కాలేజీలో ఔట్ సోర్సింగ్ విధానంలో పనిచేసేందుకు ఏడు డాటా ఎంట్రీ ఆపరేటర్ పోస్టులకు ఏకంగా 300 మంది దరఖాస్తు చేసుకోగా, వీరిలో అర్హత సాధించిన 268 మంది నిరుద్యోగులు పోటీ పడుతున్నారు. 268 మందికి ఈనెల 11న బుధవారం ఉదయం 11 గంటలకు కలెక్టరేట్‌లో కంప్యూటర్ ఆధారిత అర్హత పరీక్ష నిర్వహిస్తామని మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ గోపాల్‌రావు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. 268 మందికి సంబంధించిన సమాచారం వైద్య కళాశాల వెబ్‌సైట్ https:// gmcjangaon. org/downloadలో పొందుపర్చామని ఆయన తెలిపారు. అభ్యర్థులు అప్లికేషన్ రశీదు, ఒరిజినల్ ఆధార్ కార్డుతో ఉదయం 10 గంటలకు రిపోర్ట్ చేసిన వారికి మూడు బ్యాచ్‌లుగా చేసి మొదటి బ్యాచ్ 11 గంటల నుంచి పరీక్ష నిర్వహిస్తామని తెలిపారు. అభ్యర్థులకు ఫోన్ లేదా SMS ద్వారా సమాచారం ఇస్తామని పేర్కొన్నారు.

ఎంఎస్‌పీ జిల్లా కార్యదర్శిగా కుమారస్వామి

బచ్చన్నపేట, డిసెంబర్ 7: మహాజన సోషలిస్టు పార్టీ జిల్లా కార్యదర్శిగా పాకాల కుమారస్వామిని నియమిస్తున్నట్లు ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు గద్దల కిశోర్ తెలిపారు. ఈ మేరకు నియామక పత్రాన్ని శనివారం అందించారు. ఈ సందర్భంగా కుమారస్వామి మాట్లాడుతూ గ్రామాల్లో ఎంఎస్‌పీ బలోపేతం కోసం పాటుపడుతానని అన్నారు.

గోపా జనగామ పట్టణ అధ్యక్షుడిగా రామకృష్ణ

జనగామ, డిసెంబర్ 7 (నమస్తే తెలంగాణ) : గౌడ అఫీషియల్స్ అండ్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ (గోపా)జనగామ పట్టణ అధ్యక్షుడిగా గునిగంటి రామకృష్ణ మరోసారి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షులుగా బొల్లెపల్లి విశ్వనాథ్ గౌడ్, కోతి విజయ్ కుమార్ గౌడ్, ప్రధాన కార్యదర్శిగా కక్కెర్ల శ్రీనివాస్ గౌడ్, కోశాధికారిగా కన్నా శ్రీనివాస్‌గౌడ్, కార్యదర్శులుగా పాముకుంట్ల కిరణ్‌గౌడ్, అనంతుల అనిల్ గౌడ్, ఆర్గనైజింగ్ సెక్రటరీలుగా పాముకుంట్ల సుధాకర్ గౌడ్, సుధగాని విజయ్‌గౌడ్‌ఎన్నికయ్యారు.

బచ్చన్నపేట మండల అధ్యక్షుడిగా సందీప్‌గౌడ్

బచ్చన్నపేట, డిసెంబర్ 7: గౌడ అఫీషియల్ అండ్ ప్రొఫెషనల్స్(గోపా) మండల నూతన కమిటీని శనివారం ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా బొమ్మెన సందీప్‌గౌడ్ , గౌరవాధ్యక్షుడిగా నలగోని బాలకిషన్, ఉపాధ్యక్షులుగా వనమైన వెంకటేశ్, కల్వకుంట్ల శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శిగా కొయ్యడ లింగం, కార్యదర్శులుగా సంజీవులు, మహేష్, ఆర్గనైజింగ్ కార్యదర్శిగా కక్